కూటమి ఓటమికి రె'బెల్స్'

- గుంటూరు నగరంలో 133 మంది స్వతంత్ర అభ్యర్థులు
- అందులో 80 మందికిపైగా టీడీపీ, జనసేన, బీజేపీ రెబెల్స్
- అయోమయ పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్లు
- సస్పెండ్ బాట పట్టిన టీడీపీ అధిష్టానం

పట్టుంబజారు: కూటమికి ఓటమి భయం పట్టుకుంది. ఏళ్ల తరబడి టీడీపీ జెండాను పట్టుకున్న కార్యకర్తలను నిలువునా మోసం చేసిన పరిస్థితులు నెలకొన్నాయి. మిత్రధర్మాన్ని పాటించకుండా జనసేన, బీజేపీలకు మొండిచేయి చూపించిన నేపథ్యంలో ఆయా పార్టీల నేతలే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలోకి దిగారు. తమకు జరిగిన అన్యాయానికి కూటమిపై తిరుగుబావుటా ఎగురవేశారు. ఈ క్రమంలో గుంటూరు కార్పొరేషన్ ఎన్నికలు ఎంతో హాట్‌గా మారాయి. కూటమి ఓటమికి 'రె'బెల్స్' మోగుతున్నాయి. ఇప్పటికే నష్టపోయిన వర్గాలలో కూటమి ప్రజాదరణ పెరుగుతోందని సొంత పార్టీ నేతలను సస్పెండ్ చేస్తూ భయపెట్టే ఆలోచనకు దిగడంతో వ్యతిరేకత పెరుగుతోంది.

ఆర్థికబలమే ప్రామాణికం

కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ నవంబరు ఒకటో తేదీన జరగనుంది. వైఎస్సార్ సీపీ నేతలు నుమతుల్యతను పాటిస్తూ, ఇండా పట్టుకుని పాటు పడిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యం కల్పించే దిశగా అడుగులు ముందుకు వేశారు. ఆయా ప్రాంతాల్లో కష్టపడి పనిచేసే వారికి పెద్దపీట వేశారు. గుంటూరు ఈస్ట్, వెస్ట్‌లో ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గిరా మాధవిలు కేవలం డబ్బులనే ప్రామాణికంగా తీసుకుని సీట్లు కేటాయించిన పరిస్థితులు ఉన్నాయని కూటమి కేడర్ బహిరంగంగానే చెబుతోంది. అనేక కూటమిలో ఎవరికి సీటు కేటాయించారో కూడా అర్థం కాని పరిస్థితులు దాపురించాయి. ఈ క్రమంలోనే పలు ప్రాంతాల్లో తమకు అవకాశం దొరుకకపోవడంతో నామినేషన్లు వేశారు. ఇంతే కాకుండా ఎంతోమంది కూటమి అభ్యర్థులు 'ఫ్రెండ్లీ కాంపిటేషన్' పేరుతో ముందుకు వచ్చారు. నగరంలో మొత్తం 76 డివిజన్లు ఉండగా, శ్రీత్రస్తాయిలో సీట్లు సర్దుబాటు కాకపోవడంతో అధిక సంఖ్యలో కూటమి నుంచి రెబెల్స్‌గా పోటీకి దిగుతున్నారు. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు రెబెల్స్ పోటీ మింగుడుపడని అంశంగా మారింది.




జాబితా పెద్దదే...

- 10వ డివిజన్‌లో జనసేన తరపున చామర్తి ఆనంద్‌సాగర్ పోటీ చేస్తుండగా, బీజేపీ నుంచి శంకర్యాదవ ఉమాశంకర్ బరిలో దిగారు.
- 13వ డివిజన్ నుంచి టీడీపీ తరపున గాలి సతీ ఎజాబా పోటీ చేస్తుండగా, జనసేన అభ్యర్థిగా కూరాకుల పెదశ్రీనివాసరావు తలపడుతున్నారు.
- 22వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థిగా మల్లాల లక్ష్మీనారాయణ పోటీ చేస్తుండగా, జనసేన నుంచి నంకూరి శ్రీనివాసరావు బరిలో దిగారు.
- 24వ డివిజన్‌లో బీజేపీ తరపున కావలి ఉదయభాస్కర ప్రకాష్, జనసేన నుంచి పోతిన నిమ్మల వెంకటరమణ పోటీ చేస్తున్నారు.
- 39వ డివిజన్‌లో జనసేన నుంచి వసుపల్లెటి నరసింహారావు, బీజేపీ నుంచి బాదం శ్రీనివాసరావు తలపడుతున్నారు.
- పీటీడబ్ల్యూ 49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థిగా బలిజ సుగుణాదేవి, జనసేన అభ్యర్థిగా బండ్రెడ్డి విద్యావతి, 63వ డివిజన్‌లో టీడీపీ నుంచి దేవర శౌరీ, జనసేన తరపున కొర్రపాటి నాగేశ్వరరావు పోటీకి దిగారు.
- 7వ డివిజన్‌లో ఖుద్దూస్ కూడా టీడీపీ సీటు ఆశించి భంగపడి రెబల్‌గా పోటీ చేస్తున్నారు. దాదాపు అన్ని డివిజన్లలో టీడీపీ, జనసేన, బీజేపీ రెబల్ అభ్యర్థులు వలు గుర్తులతో పోటీకి దిగిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. 133 మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఉండే, వారిలో సుమారు 80 నుంచి 90 మంది వరకు కూటమిలో నమ్ము స్వయం లేక నామినేషన్లను దాఖలు చేసినవారేనని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

నస్సెన్షన్ బాట

పరిస్థితులను మానిన టీడీపీ అధిష్టానం అభ్యర్థులను సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు దిగుతోంది. ఇప్పటికే 24 డివిజన్‌లలో టీడీపీ సీటు ఆశించి భంగపడటంతో పోటీ చేస్తున్న బ్యే వెంకటేశ్వరరావు యాదవ్ 40 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ముందుకు సాగారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పోటీ చేసి ఓడిపోయారు. టీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ దీరని ద్రోహం చేశారని ఆరోపిస్తూ పాస్కారు రోడ్డులోని ఆయన కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో బ్యే వెంకటేశ్వరరావు యాదవ్‌ను ఇటీవల పార్టీ నుంచి నస్సెన్షన్ చేశారు. మరికొంతమందిని ఇప్పటికే నస్సెన్షన్ చేసిన టీడీపీ అధిష్టానం,... కూటమి నేతలను నస్సెన్షన్ల పేరుతో భయాందోళనలకు గురి చేస్తోంది. దీంతో మిగిలిపోయిన తెలుగు తమ్ముళ్లు, జనసేన నేతలు పూర్తిస్థాయిలో కూటమి అభ్యర్థుల వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలుస్తోంది. కూటమిలో ఏర్పడిన గందరగోళ పరిస్థితులు, చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న పూర్తి స్థాయి వ్యతిరేకతకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీ నేతను సస్పెండ్ చేస్తున్నట్లు ఇచ్చిన ప్రకటన ప్రకటన



ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- ఎస్పీ వకుల్ జిందాల్
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ భద్రత
- మద్యం, నగదు పంపిణీపై ప్రత్యేక నిఘాకు ఆదేశాలు

నగరంపాలెం: జిల్లాలో వచ్చినెల ఒకటిన జరగనున్న ఎన్నికలు ధృష్ట్యా ముందస్తుగా పోలీస్ భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. గురువారం నగరపాలెం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిఘా ఉంచాలని అన్నారు. చట్ట ప్రకారం వారిపై బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల పోలింగ్‌కు ఆటంకం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో, ఓటర్ల క్యూలైన్లలో ఎన్నికల ప్రచార వీడియోలు ప్రదర్శించాలని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పట్టిక ఆధారిత సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ గుర్తులేని ఓటర్ స్లిప్‌లు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో పంపిణీ చేయాలని అన్నారు. ఎన్నిక లకు 48 గంటల ముందే మద్యం దుకాణాలు మూసివేయాలని చెప్పారు. మద్యం అక్రమ నిల్వలు, విక్రయాలు, పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 31 నుంచి మొబైల్ పార్టీలు, స్టైకింగ్ ఫోర్స్ బృందాలతో పర్యవేక్షణ చేయాలని అన్నారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, రౌడీషీటర్లను ఎన్నికల ఏకాంట్లుగా నియమించవద్దని సూచించారు. సున్నిత, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి పోలీస్ సిబ్బంది పట్ల రాజీ, విజిల్ ఉండాలని చెప్పారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమర్థ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఎటువంటి భయాలు, ఒత్తిళ్లు, ప్రలోభాలకు గురికావద్దని అన్నారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.

కొంప ముంచిన పాముపిల్ల

- ప్రతిపాడులో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- నమ్మకు గుర్తించేందుకు విద్యుత్ సిబ్బంది నానా తంటాలు
- దాదాపు రెండున్నర గంటల పాటు 40 కి.మీ మేర విద్యుత్ లైన్ల తనిఖీ
- నడింపాలెం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్‌ఫై పాముపిల్లను గుర్తించిన సిబ్బంది




33 కేవీ క్రాస్ ఆర్మ్‌లో చిక్కుకున్న పాముపిల్ల

ప్రత్తిపాడు: ఓ పాము పిల్ల కొంప ముంచింది. హైటెన్షన్ విద్యుత్ లైన్‌పైకి ఎక్కి క్రాస్ ఆర్మ్‌లో చిక్కుకుని విద్యుత్ సరఫరాకు విఘాతం కలిగించింది. పదే పదే విద్యుత్ అంతరాయం ఎందుకు వస్తుందో అర్థం కాక విద్యుత్తేతర సిబ్బంది పెట్రోలింగ్ చేసి సమస్యను గుర్తించిన ఘటన మండలంలో చోటుచే సుకుంది. ప్రత్తిపాడులో గురువారం ఉన్నట్టుండి పలు మార్లు అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిం ది. టెక్నికల్‌గా సమస్య ఉందేమోనని ఆఫీసు అధికా రులు ఊరంతా ఇల్లెడకట్టారు. అయినా సమస్య ఎక్కడుందో అంతుచిక్కలేదు. ఆర్నాల్డ్ తుపాను ప్రభా వంతో ఏదైనా విద్యుత్ లైన్‌పై పాములు, పక్షులు, కొమ్మలు లాంటివేమైనా పడి విద్యుత్ సరఫరాకి పదే పదే అంతరాయం కలుగుతుందేమోనన్న సందేహం ప్రత్తిపాడు ఏఈ డి. సాంబశివరావుకు కలిగింది. దీంతో ఆయన సమస్యను గుర్తించేందుకు మండలంలోని అన్ని గ్రామాల లైనేమెన్లు, సిబ్బందిని పీల్చే కబురు పంపారు. సుమారు 40 కిలోమీటర్ల మేర ఎసిమిది మంది సిబ్బంది రెండున్నర గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహించారు. చివరకు మండల పరిధిలోని యనమదల విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో నడింపాలెం వద్ద హైటెన్షన్ విద్యుత్ లైన్‌పై పాము పిల్ల ఉన్నట్టు గుర్తించారు. లైన్‌పైకి ఎక్కిన పామువల్ల 33 కేవీ క్రాస్ ఆర్మ్‌లో చిక్కుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గుర్తించారు. గాలికి అటు ఇటు ఊగుతూ లీగలకు తగులుతుండటంతో ట్రిప్ అయ్యి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నిర్ధారణకు వచ్చారు. మరో అర్ధగంట పాటు ప్రయత్నించి లైన్‌పై ఇరుక్కున్న పామువిల్లను బయటకు తీయడంతో సమస్య పరిష్కారమైంది.

బయోటెక్నాలజీ పాత్ర కీలకం


- శాస్త్రవేత్త డాక్టర్ ఓంకార్‌నాథ్ తివారీ
- విజ్ఞాన్‌లో జాతీయస్థాయి బయోటెక్నాలజీ సదస్సు ప్రారంభం



మాట్లాడుతున్న డాక్టర్ ఓంకార్ నాథ్ తివారీ

చేబ్రోలు: వ్యవసాయ పరిశ్రమ, జీవవైవిధ్య సంరక్షణ, ఆహార భద్రత, సహజ వనరుల సమర్థ వినియోగం వంటి అంశాల్లో బయో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్, శాస్త్రవేత్త డాక్టర్ ఓంకార్‌నాథ్ తివారీ అన్నారు. చేబ్రోలు ఎడుకొండలు వల్లభనేని విజ్ఞాన్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 'బయోటెక్నాలజీ ఫర్ సస్టెనబుల్ డెవలప్‌మెంట్-2026 జాతీయస్థాయి సదస్సు గురువారం ప్రారంభమైంది. తివారీ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు ఉన్నతశ్రేణి పరిశ్రమలాలుగా మలంచడం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. బయో 4.0నేటి- నెక్స్ట్ 2026 సదస్సులో భాగంగా జీవవైవిధ్య పరిరక్షణ, పునరుత్పాదక జంతన ప్రాణుల్లో బయోటెక్నాలజీ అనువర్తనాలు, సాంకేతిక పరిజ్ఞానాలు, ఉత్పత్తులు, సేవలపై విస్తృతంగా చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ సదస్సులో 1500 మంది ప్రతినిధులు, 100 మంది ప్రముఖ వక్తలు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో 1500 మంది ప్రతినిధులు, 100 మంది ప్రముఖ వక్తలు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో 1500 మంది ప్రతినిధులు, 100 మంది ప్రముఖ వక్తలు పాల్గొంటున్నారు.

పోలీస్ కుటుంబాలకు ఉచితంగా వైద్య పరీక్షలు



నగరంపాలెం: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా గురువారం నగరం పాలెంలోని పోలీస్ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యాన శిబిరం కొనసాగింది. శిబిరాన్ని జిల్లా ఎస్పీ (పరిపాలన) జీవీ రమణమూర్తి, ఏఆర్ డీఎస్పీ సంకురయ్య, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్‌బాబు, ఎసిబీ సీఐ-2 మల్లికార్జునరావు, ఏఆ సుల్తాన ప్రారంభించారు. రమేష్ ఆసుపత్రి గుండె వైద్యులు కిరాత్ రత్న నల్ల మోతు, సివిని, పోలీస్ ప్రభుత్వాసుపత్రి వైద్యులు అర్చన, వైద్య సిబ్బంది హాజరయ్యారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. రక్తపోటు (బీపీ), షుగర్, వీఎఫ్‌టీ, ఈసీజీ, ఎకో వైద్య పరీక్షలు చేశారు. వ్యాధినిర్ధారణ పరీక్షలు అనంతరం వైద్య సలహాలిచ్చి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

దోపిడీ కేసులో డ్రైవర్ పథకం

- మారు వేషంలో పోలీసులమంటూ బెదిరింపులు
- రూ.15 లక్షలు అపహరణ
- నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం స్వాధీనం
- చినకాకాని సమీపంలో నిందితుల పట్టివేత
- వివరాలు వెల్లడించిన నార్త్ జోన్ డీసీపీ వెంకట్‌రెడ్డి



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ వెంకట్‌రెడ్డి

మంగళగిరి టౌన్ : మంగళగిరి మండలం కాజా టోల్‌గేట్ సమీపంలో రూ.15 లక్షల నగదు దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నగదు తరలిపు వివరాన్ని ముందుగానే తెలుసుకున్న బాదితుడి డ్రైవర్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి పథకం రచించాడు. మళ్లీ ఆ పోలీసులమంటూ ఆకొందరిను బెదిరించి నగదు అపహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల నుంచి రూ.15 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్లు, నేరానికి ఉపయోగించిన నలుపు రంగు దిచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం వలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా నార్త్ జోన్ డిసిపి-3 డీఎస్పీ కె. వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లతో కలిసి వివరాలను వెల్లడించారు.

డ్రైవర్ నుంచే నగదు సమాచారం...

గుంటూరు నగరంలోని ఆర్ఏ కాలనీకి చెందిన షేక్ అన్వర్ ఆరెంజ్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నిర్వహిస్తున్నారు. ఆదే సంస్థలో అకౌంటెంటిగా పనిచేస్తున్న రఫీఉల్లా యజమాని సూచన మేరకు ఈ నెల 26న రూ.15 లక్షలను నల్ల బ్యాగులో పెట్టి తన స్కూటీ డిక్కీలో ఉంచుకుని కాజా టోల్‌గేట్ వద్దకు వచ్చాడు. ఈ విషయం ముందుగానే తెలుసుకున్న అన్వర్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న షేక్ జాని తన స్నేహితులైన షేక్ నూరజ్, షేక్ నాగూర్ బాషాలతో కలిసి నగదు కాజేయాలని నిర్ణయించుకున్నాడు.

ఎన్నికల కోడ్ పేరుతో బెదిరింపులు....

పథకంలో భాగంగా నూరజ్, నాగూర్‌బాషాలు మఫ్టీలో వచ్చి తాము పోలీసులమని రఫీఉల్లాను నమ్మించి ప్రయత్నం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని రూ.15 లక్షలతో నగదు తరలిస్తున్నావంటూ బెదిరించి డిక్కీ లోని నగదు బ్యాగును తీసుకుని పారిపోయారు. ఆతని వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లను లాక్కొని నగదును స్వా దీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం నగార్జున యూనివర్సిటీ సమీపంలో రఫీఉల్లా న్యూటిని అడ్డగించి మరోసారి భయభ్రాంతులకు గురిచేశారు.

డిక్కీ పగులగొట్టి నగదుతో పరార్...

డ్రైవర్ జానీ సూచనల మేరకు మిగిలిన ఇద్దరూ మరోసారి రఫీఉల్లాను అడ్డుకుని దాడికి దిగారు. అతని చొక్కా చింపి, చంపేస్తామంటూ హెచ్చరిం చారు. ఈ క్రమంలో జానీ బాధితుడి దృష్టిని మరల్చగా, నూరజ్, నాగూర్ భాషలు న్యూటి డిక్కీని బలవంతంగా పగులగొట్టి అందులోని రూ.15 లక్ష నగదుతో కూడిన నల్ల బ్యాగును తీసుకుని విజయవాడ వైపు పారిపోయారు.

చినకాకాని వద్ద పట్టివేత....

బాధితుడి ఫిర్యాదుతో సీసు నమోదు చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం చినకాకాని గ్రామంలోని రాజకీయల్ రోడ్డు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అయిదుగురిని తీసుకున్నారు. అదన్ను యిన వారిలో షేక్ జాని, షేక్ నూరజ్, షేక్ నాగూర్ భాషలు ఉన్నారు. వారి నుంచి రూ.15 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించిన స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో రూరల్ సీఐ చిరుమామిళ్ల వెంకట్, ఎసిఐలు చిరకీజ, నవీన్ నాయక్, ఏఎసిఐ రత్నరాజు, హెడ్ కానిస్టేబుళ్లు రాము, బలమారావు, శ్యాము, హోంగార్డు వీరయ్య పాల్గొన్నారు. కేసును ఛేదించిన సిబ్బందిని డీసీపీ వెంకటేశ్వర్లు అభినందించారు.

చిట్టీల మోసం కేసులో జైలు, జరిమానా

తెనాలిరూరల్: చిట్టీల పేరుతో మోసానికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అమృతలూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన కాండ్రు లలిక్యము 2021-2022 సంవత్సరాలలో బోడపాడు గ్రామంలో చిట్టీ పాటలు నిర్వహించింది. కొందూరి కుమారి, కొందూరి యోహాను, దేవరపల్లి రాజేష్, చట్టిలే లలితకుమారి మరి కొంతమందిని సభ్యులుగా చేర్చుకుంది. నిర్ణీత చిన గడువు పూర్తయినా వారికి డబ్బులు ఇవ్వకుండా బెదిరించింది. అంతేక కుండా గ్రామంలో మరికొందరి వద్ద అప్పుగా తీసుకొని పెద్ద మొత్తంలో డబ్బు ఎగ్గొట్టింది. ఈ విషయంపై 2022 మే 21న కొందూరు కుమారి ఆంధ్ర తెరపున అప్పుతలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇప్పటి ఎసిఐ వాసు కేసు నమోదు చేయగా తదుపరి ఎసిఐ అనిల్‌కుమార్ ఆమెపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు గురువారం విచారణకు రాగా కాండ్రు లలి తమ్మపై కోర్టులో నేరం నిరూపణ కావడంతో రెండవ అదనపు సివిల్ జడ్జ్ జూనియర్ డివిఎస్) గ్రంథి శ్రీనివాస్ ఆమెకు ఎనిమిది నెలలు జైలు శిక్ష, రూ. రెండు వేలు జరిమానా విధించారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వరహసీను సునీల్ కుమార్ వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుల్ శరత్ బాబు సహకారం అందించారు.




సాక్షి క్లాసిఫైడ్స్
Education
WANTED SCHOOL BUILDING
■ Wanted School Building (20 - 30 rooms) in Lakshmipuram, Pandaripuram, Koritipadu & near by areas in GNT. 6305028254 [G-1188]
Services
GOLD FINANCE
■ బంగారు ఖాతాదారులారా! ఏ ఇతర సైటేషన సంస్థలో తాకట్టులో ఉన్నది విడిపించి ఠ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్టాట్ కాన్ఫ్) ఫోన్ : 81422 92071 [G-58]
Wanted
■ గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ షాప్‌లో సేల్‌మెన్ మరియు యువతీయువకులు కావలెను. ఆకర్ష ణీయమైనజీతం. సంప్ర.: 98479 74940 [G-803031]
■ Wanted Girls aged 18-24Yrs to work as Sales Girls in a Jewellery Shop. Full time / Part time. Uttam Jeweller, Fruit market, Main Road, Lalapet, Gnt. 92003 11201 [G-802779]
■ ప్రముఖ Axis Max Life Insurance సంస్థ వనిచేయుటకు Rtd, గృహిణులు, వ్యాపార వ్యక్తులు, VRS, P/T,F/T కొలసిగా కావలెను. సంప్ర.: ఫో 95159 80476 [G-803026]
■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అవసరం ఫ్ర స్టాఫ్ కలిగి పనిచేయుటకు ధైరాక ట్యూషన్, హోస్ట్ ఫైవ్, 10thపాస్, 5ft10cసైజువున్న క్రీ ఫ్ర్ ఫ్ర్ర్ ఫ్ర్ర్ ఫ్ర